


# పై అంతస్తు

యర్రంశెట్టి శాయి

"త్రయ్యగారు పిలుస్తున్నారు...." ్యాన్ ఇందిర దగ్గరకొచ్చి చెప్పాడు.

ఇందిర చటుక్కున లేచి డిక్టేషన్ బుక్ తీసుకొని మేనేజర్ గదిలోకి నడిచిం ఆ మేనేజరు అంతకు ముందురోజే ఛా తీసు కొన్నాడు. వైజాగ్‌నుంచి బదిలీలో ్చాడీ ఆఫీసుకి. ఆ ముందురోజంతా ఛా తీసు కొనే హడావుడిలోనే సరిపోయింది. ంచేత తమ ఏపనీ లేకుండానే కూర్చోవాల్సి ్చింది రోజంతా.

"గుడ్‌మార్నింగ్ సర్...." చిరున ్వతో పలుకరించి అతని కెదురుగ్గా పెన్సి పట్టు కొని రాయడానికి సంసిద్ధమయిందామె

"గుడ్‌మార్నింగ్ మిస్...." పేర ోసం ఆమెవేపు చూశాడతను.

"ఇందిర...." నవ్వుతూ చెప్పిం మె.

"గుడ్! ది నేమ్ అయ్ లైక్.. మిస్. ఇందిరా! ఫిలిప్స్ అండ్ శామ్‌సన్ క పెనీకి లెటర్ డిక్టేట్ చేస్తాను. రాసుకోండి!

అతను ఉత్తరమంతా పూర్తిచేసే రకూ తలెత్తకుండానే రాసుకొందామె. అత వంక చూడాలంటే బిడియంగా ఉంది ఇందిరకు. అదివరకు మేనేజర్లా ఇతను వయసుముళ్ళిన వాడు కాదు. నవయువకుడు. వివాహం కూడా కాలేదని ఆఫీసులో అందరూ అనుకొం టూంటే వింది తను. అతన్ని చూశాక మరింత ఆశ్చర్యపోయిందామె. చాలా ఆధుని కంగా కూడా డ్రస్ చేసుకొన్నాడతను. బెల్ బాటమ్ పాంటు, చారలచొక్కా, పెద్దజుట్టు, చైనీస్‌మీసకట్టూ-అన్నీ మరింత అందాన్ని స్తున్నాయతనికి. అందానికి తోడు అది మరీ మరీ చూడాలనిపించేట్లుంది.

ఆ ఉత్తరం టైపుచేసి సంతకం తీసుకో డానికి మళ్ళీ అతని గదిలోకి నడిచింది ఇందిర. అతనికి ఫ్లాస్కులోనుంచి ఓ కప్పులో కాఫీపోసి అందిస్తున్నాడు ప్యూను.

"కాఫీ ఆమెక్కూడా ఇవ్వు..." ప్యూన్‌ని ఆజ్ఞాపించాడతను.

"అహ....వద్దండీ...." మొఖమాటంగా అంది ఇందిర.

"భలేవారే! కాఫీ వద్దంటారేమిటి? కూర్చోండి ముందు..."

ఇంకేమనాలో తెలీక కుర్చీలో కూర్చుండి పోయింది ఇందిర. ప్యూను మరో కప్పులో కాఫీపోసి ఆమె కందించాడు. ఆమె తాగటం పూర్తయేలోగానే తను తాగేసి ఆమె టైపు చేసి తెచ్చిన ఉత్తరం ఓసారి చూసి "బావుంది. చాలా నీట్‌గా చేశారు...." అభినందిస్తూ అన్నాడు.

"మీరు ఎంతకాలంనుంచీ చేస్తున్నారు స్టెనోగా?" అడిగాడతను.

"రెండేళ్ళవుతోంది....అంతకుముందు ఓ సంవత్సరం ఇదే ఆఫీసులో టైపిస్ట్‌గా ఉండే దాన్ని. ఈలోగా షార్ట్‌హాండ్ పాసవడంతో ఈ పోస్ట్ దొరికింది—"చిరునవ్వుతో చెప్పిం దామె.

"వెరీగుడ్! మీలాంటి ఎఫిషియంట్ స్టెనో ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. వైజాగ్‌లో ఓ ముసలాయన ఉండే వాడు. పాపం ఆయనకు ఎన్నో సమస్య లుండేవనుకొంటాను ఇంట్లో. అంచేత ఆఫీస్‌లో చురుకుగా ఉండేవాడుకాదు. అన్నీ మర్చిపోతూండేవాడు. ఆయనని మందలించా

లంటే చెడ్డ భయంగా ఉండేదినాకు. ఎం కంటే ఇంచుమించుగా మా డాడీ వయసు టుందాయనకు. అంత పెద్దాడిని మందలి చడం ఎలా సాధ్యమవుతుంది?"

"అవును...." అతనిని సమర్థిస్తూ అం ఇందిర. ఆరోజు గడిచేసరికి అతనిదగ్గ ఎలాంటి జంకూ లేకుండా పోయిందామె! కలివిడిగా, మర్యాదగా మాట్లాడే అత ఆఫీసరులా కాకుండా ఓ స్నేహితునిలా అ పిస్తున్నాడు. ఇంతకుముందు మరే మేనేజ లోనూ లేని గుణం ఇది. సాధారణం ప్రతివాళ్ళూ తాము ఆఫీసర్లనీ, ఎదుటివాళ తమకింద పనిచేసే గుమాస్తాలనీ గుర్తుం కొని, అవతలివాళ్ళు కూడా గుర్తుంచుకొనే మాట్లాడేవాళ్ళు. ఆ 'తేడా'ని ప్రతి విషయ లోనూ ఎత్తిచూపేవారు.

కొద్ది రోజుల్లోనే అతను ఆఫీసుల అందరి మన్ననలకూ పాత్రుడయిపోయాడ అందరూ అతని సుగుణాల్ని ఏకరువు పె వారే. అందరూ పొగిడేవారే.

ఇందిరకు అతని దగ్గర ఎంతో చ వేర్పడింది. ఆ చనువు రాన్రాను ఆమె ఆశల్ని కలుగజేయసాగింది. అతని రూప అతని మాటలు, అతని హోదా — అన్నీ ఆమెను అమితంగా ఆకర్షించినయ్. అప్ప నుంచీ ఆమె అలంకరణలో మార్పువచ్చిం ఖరీదయిన చీరలు కట్టుకోవడం, ఆఫీసుల ప్రతిగంటకూ 'టాయ్‌లెట్' రూమ్‌లో కె తనకున్న అందం ఏమాత్రం తగ్గకుం జాగ్రత్త పడటం, మరింత నాజూగ్గా, ఆక ణీయంగా మాట్లాడటం. "అన్ని విషయ ల్లోనూ శ్రద్ధతీసుకొనే మీలాంటి స్త్రీలు చాల తక్కువమంది ఉంటారండీ...." ఓరో అన్నాడు మేనేజరు.

ఇందిర పొంగిపోయింది ఆ పొగడ్తకి.

"మీకింకా వివాహం కాలేదుకదూ?" తిరిగి అడిగాడతను.

"ఇంకా లేదండీ...." ఆ జవాబిస్తున్న ప్పుడు ఆమె చూపులు అతని చూపులతో కలసి కిందకు వాలిపోయినయ్. గుండెల వేగంగా కొట్టుకొన్నయ్. ఆశలు కళ్ళల్లో నిలచినయ్.

"నాకూ ఇంకా కాలేదులెండి! ఇంట్లో మా మమ్మీ, డాడీ ఒకటే పట్టుపడుతున్నారు మారేజ్ చేసుకోమని. ఏదో వంకపెట్టి తప్పిం చుకు తిరుగుతున్నాను...." నవ్వుతూ అన్నాడతను.

ఇందిరకు తన తల్లీ తండ్రీ గుర్తుకొచ్చారు.

వాళ్ళూ తను వివాహం విషయం తొందర పెడుతూనే ఉన్నారు. ఆమధ్య ఒకతను తనను చూచివెళ్ళాడు కూడా. అతను చూడ్డానికి బాగానే ఉన్నాడు. ఆ వూళ్ళోనే ఓ కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో గుమాస్తా ఉద్యోగం చేస్తున్నాడు. ఇంచుమించుగా అన్ని విషయాలూ వప్పందమయిపోయినట్లే. తను 'ఊ' అంటే ఒకటి రెండు నెలల్లో వివాహం కూడా అయిపోతుంది. కానీ తను 'ఊ' అనలేదు. అనేలోగానే ఈ కొత్త మేనేజరు వచ్చేశాడు. ఇతనితో ఏర్పడ్డ చనువు కొత్త ఆలోచనలకు దారితీసింది. పాత ఆలోచనలను పునరాలోచించాల్సిన అవసరం ఏర్పడింది.

తనూ ఆ గుమాస్తా వివాహం చేసుకొంటే తన జీవితం మామూలు జీవితమయిపోతుంది. కొద్దిరోజులు ఆనందం-తరువాత పిల్లలు-తామిద్దరూ ఉద్యోగంచేసే వాళ్ళు కాబట్టి-తనకి రెండు బాధ్యతలు! ఇల్లూ, ఆఫీసూ-వీటికి తోడు పిల్లల్ని చూడటం. వాళ్ళు పెరిగి పెద్దాళ్ళయేవరకూ వాళ్ళను కనిపెట్టి ఉండటానికి ఇంట్లో బంధువులూ! నిజంగా తను నరకంలో పడిపోతుంది. సుఖం, సంతోషం అన్నీ అతిత్వరలోనే తుడిచిపెట్టుకుపోతాయ్. జీవితం కేవలం యాంత్రికంగా తయారవుతుంది. తన స్నేహితురాలు రజనిని చూడటం లేదూ? వివాహానికి ముందు ఎంత సరదాగా ఉండేది? ఎంత దర్జాగా గడిపేది? ఇప్పుడా సరదాలేదు. దర్జాలేదు. ఇంట్లో బండెడు చాకిరీచేసి, ఈసురోమంటూ ఆఫీస్‌కొచ్చి ఇక్కడా చాకిరీ చేసి మళ్ళీ ఇంటికెళ్ళి చాకిరీ—

వివాహ మయింతర్వాత ఆడది ఉద్యోగం చేయకూడదు. ఆ బాధేదో మగాడే పడాలి. కాని ఈ రోజుల్లో కేవలం ఒకరి సంపాదన మీద ఆధారపడి బ్రతకడం కూడా కష్టమే. ఒకవేళ....ఒకవేళ .... తనను ఈ కొత్త మేనేజర్ ప్రేమిస్తే-వివాహం చేసుకొంటే-ఆ జీవితం స్వర్గమే అవుతుంది. అతనికేం తక్కువని? పదిహేను వందలు జీతం. కారూ, బంగళా, నౌఖరూ-అసలు తన అంతస్తే మారిపోతుంది. హోదా మారిపోతుంది. తను ఈ ఉద్యోగంచేసే అవసరమే ఉండదు. తనకు తెలిసిన చాలామంది ధనిక స్త్రీలలాగా తనూ కార్లో క్లబ్బులకూ, మిగతా సాంఘికసేవ కార్యక్రమాలకూ తిరగవచ్చు. ఎప్పుడూ వినోదాలూ, విందులూ, పిక్నిక్‌లూ, టూర్లూ-ఒకటేమిటి? సర్వస్వం అనుభవించవచ్చు.

అందుకే ఆ గుమాస్తాతో వివాహనికి 'ఊ' అనలేదు ఇందిర.

"నా పరిస్థితీ అలాగే ఉందండీ! మావాళ్లు పెళ్ళి చేసేద్దామన్న తొందర్లో ఉన్నారు. నేనేమో వద్దని మొండికేశాను...." సిగ్గు పడుతూనే అందామె.

అతను ఆమెవంక ఆశ్చర్యంగా చూశాడు.

"వివాహం వద్దంటున్నారా?" అడిగాడు నమ్మలేనట్లు.

"అవును...." నవ్వుతూ అందామె.

"ఎందుకని?"

ఏం జవాబు చెప్పాలో తెలీలేదు ఇందిరకి. తన మనసులో ఉన్న విషయం ఎలా చెప్తుంది? చెప్పకుండా వదిలేయడం కూడా మంచిదికాదు. అతనిమీద తనకున్న ఆశని-చెప్పాలంటే ఇంతకంటె మంచి అవకాశం రాదు. స్పష్టంగా చెప్పేయకపోయినా, అతనికి తన మనసు చూచాయిగానయినా తెలియాలి.

"పోనీలెండి. మీకు అభ్యంతరమయితే చెప్పకండి...." అతనే నవ్వుతూ అన్నాడు.

"అదేంకాదు...." చప్పున మాట్లాడింది ఇందిర. అతనిదగ్గర తనకి రహస్యాలున్నాయని అతను అనుకోకూడదు.

"నిజం చెప్పాలంటే నాకు అన్నివిధాలా నచ్చిన మనిషి దొరికితేనే చేసుకోవాలనుకొంటున్నాను."

తలొంచుకొని ఎర్రని చేతిగోళ్ళవంక చూసుకొంటూ అందామె.

"ఓహో-అయితే ఆ మనిషి కనబడగానే చేసేసుకొంటారన్నమాట!" అంతా తెలిసిపోయినట్లు అన్నాడతను.

తలూపింది ఇందిర. అంతకంటె ఇంకెలా చెప్పాలో తెలీలేదామెకి. అయినా తన మనసులో అతనే ఉన్నాడన్న విషయం అతనికి అర్థమయ్యి ఉండదు. సంభాషణ మరికొంతసేపు ఆ విషయంమీదే జరిగితే బావుండునని దేముడిని ప్రార్థించుకొందామె, దేముడు ఆమె ప్రార్థనని విన్నాడు.

"మరి మీరెందుకు చేసుకోనంటున్నారో తెలుసుకోవచ్చా?" సిగ్గుపడుతూనే అడిగిందామె.

అతను చిన్నగా నవ్వాడు.

"అదో పెద్ద గొడవలెండి. చెపాలంటే మనిద్దరం రెండ్రోజులు కాజువల్ లీవ్ తీసుకోవాలి...."

ఇందిర కూడా నవ్వేసింది. కాని మెలో అనుమానాలు మొదలయినాయ్.

పెద్ద గొడవ అంటాడేమిటి? కొంపదీసి అతనెవర్నయినా ప్రేమించాడా? లేక అతని ప్రేమ అంతకుముందే విఫలమయిందా? అలా జరిగితే మరిప్పుడు తను కనే కలలు ఫలిస్తాయా? లేక మొగ్గలోనే రాలిపోతాయా?

ఈలోగా అతనికోసం ఎవరో రావడంతో ఇందిర బయటకొచ్చేసి తనసీట్లో కూర్చుంది.

సమస్య మరింత క్లిష్టమయిపోయిందిప్పుడు. అతని మనసులో ఏమున్నదీ తెలుసుకోవడం సాధ్యం కావడంలేదు.

సాయంత్రం ఇంటి కెళ్ళేసరికి ఆమె తల్లి దండ్రులు ఆమెకోసమే ఎదురుచూస్తున్నారు.

"వాళ్ళు మళ్ళీ కబురు చేశారమ్మ. ఏ సంగతీ తేల్చెయ్యకపోతే మరో సంబంధం చూసుకొంటారట...." అంది తల్లి ఆందోళనగా.

"మనకికూడా న్యాయంకాదు, అలా నాన్చటం!" న్యాయం మాట్లాడుతున్నట్లు అన్నాడు తండ్రి.

"నేనింకా ఆలోచించుకోవాలమ్మ...." చిరాగ్గా అంది ఇందిర.

"అలా అంటే ఎలా? అన్నివిధాలుగా మన సంబంధం నచ్చబట్టే వాళ్ళు పాకులాడుతున్నారు గానీ అదే మరొకళ్ళయినట్లయితే ఏనాడో వదులుకొనేవాళ్ళు."

ఈ విషయం ఇందిరక్కూడా తెలుసు. వాళ్ళు తననే చేసుకోవాలని ఎందుకంత ఉవ్విళ్ళూరుతున్నారో ఊహించుకోలేనంత వెర్రిది కాదు తను. వాళ్ళది ఆర్థికంగా బాగా చితికిన కుటుంబం. ఇప్పటికి కూడా తేలిచాలని పరిస్థితుల్లోనే ఉంది. వాళ్ళకంటే తమ కుటుంబం అన్నివిధాలా మెరుగే. తండ్రికి పెన్షన్ వస్తోంది. అన్నయ్య మంచి ఉద్యోగంలోనే ఉన్నాడు. తనూ, ఇంకా చదువుకొంటున్న తన చెల్లెలూ తప్పితే వేరే బాదరబందీ ఏమీలేదు. అదీగాక తను చేస్తున్న ఉద్యోగం, తన సంపాదనా ఇవన్నీ కూడా వాళ్ళని అమితంగా ఆకర్షించినయ్. అందుకే ఈ రాయబారాలు. వాళ్ళు అడుగుతున్నకొద్దీ తనకు పట్టుదల ఎక్కువవుతోంది. ఎలాగోలా ప్రయత్నించి అన్నివిధాలా తనకంటె ఉన్నతస్థితిలో ఉన్న యువకుడిని చేసుకోవాలిగానీ, అలాంటి కుటుంబంతో సంబంధం కలుపుకొంటే వారి పరిస్థితికి తానుకూడా దిగజారాల్సి వస్తుంది. నీళ్ళల్లో మునుగుతున్నప్పుడు, అవలీలగా ఈతగొడుతున్న వాడిని పట్టుకోవాలి గాని, సగం మునిగిపోయిన వాడిని పట్టుకొంటే వాడు తను మునగడమే కాక తనను పట్టుకొన్నవాడిని కూడా ముంచేస్తాడు. ఈ సూత్రం తెలియబట్టే తను మేనేజరుని వివాహం చేసుకోవాలనుకొంటోంది. అతను అడగాలే గాని ఒక్క ఉదుటున అతని కౌగిట్లోకి దూకి తన అంగీకారం తెలియజేస్తుంది. ఇందుకు ఎన్నిరోజులు టైము పడుతుందో తనకు తెలీదు. కాని ఎన్నిరోజులయినా వేచి ఉండగలదు. ఇందిర ఏమీ మాట్లాడకపోయేసరికి వాళ్ళు ఏమీ అనలేకపోయారు.


ఆరోజు మేనేజర్ చాలా చికాకుతో ఆఫీసుకు రావటం గమనించింది ఇందిర. బహుశా ఇంటిదగ్గర అతని వివాహం గురించి గొడవ చేసివుంటారు అనుకొందామె. అరగంటసేపటి తరువాత ఇందిరను పిలిచి నోట్స్ డిక్టేట్ చేయసాగాడు. మధ్యలో ఫోన్ మోగింది.

'హలో' అన్నాడతను తీసి చెవిదగ్గర పెట్టుకొని.

"ఆ! ఆ! అవును ట్రంకాల్ బుక్ చేశాను ఓ.కే. ఫోన్ మీదే ఉంటాను...."

అని కొద్దిక్షణాలాగి మళ్ళీమాట్లాడసాగాడు "డాడీ! నేను కుమార్‌ని మాట్లాడుతున్నాను. ఆ-మమ్మీ పొద్దున్న చేరుకుంది క్షేమంగా. —ఆ! మమ్మీ దగ్గరున్న ఫోటోలన్నీ చూశాను. అందరిలోనూ సౌదామిని అనే అమ్మాయుంది చూడండి, ఆ సంబంధమే బాగుంది. వాళ్ళు కారు ఇస్తామంటున్నారుగా! ఏమిటి? వాళ్ళేమంత ఉత్సాహం చూపటంలేదా? అయినా సరే-నాల్రోజులు ఆలశ్యం అయినా ఆసంబంధమే సెటిల్ చేయండి! సరే, సరే — ఓ.కే, ఉంటానుమరి...." ఫోన్ పెట్టేశాడతను.

అతని మాటలన్నీ వింటూన్న ఇందిరకు కళ్ళవెంబడి నీళ్ళుతిరిగినయ్. అతని వివాహం నిర్ణయమైపోతోంది. అతనిమీద యెన్నో ఆశలు నిలుపుకొన్న తనని కనీసం పట్టించుకోనైనాలేదు. అతనిక్కావలసింది అందమూ మనసూవున్న అమ్మాయి కాదుగాబోలు.— కారు ఇవ్వగల స్తోమతు ఎవరికుంటే వారే అర్హులు. అంతే!



"అమ్మయ్య! నిన్నట్నుంచీ పెద్ద తలనొప్పి అయిందనుకోండి ఈ పెళ్ళిగొడవలు. ఎప్పట్నుంచో కారు కొనాలని నా ప్రయత్నం ఇంతవరకూ కుదరలేదది. ఇక ముందు కుదురుతుందనికూడా అనుకోను, అందుకే కారు తేలిగ్గా కొనివ్వగలతాహతు ఎవరికుంటే వాళ్ళ అమ్మాయిని చేసుకోవాలని అనుకొన్నాను. ఎన్నో సంబంధాలు వచ్చాయిగానీ మాకంటే అధ్వాన్నపు పరిస్థితిలోవున్న సంబంధం చేసుకుంటే సుఖ, శాంతులెక్కడనుంచి వస్తాయ్ చెప్పండి. అదే మాకంటే మంచిస్థితిలోవున్న అమ్మాయిని చేసుకుంటే ఎంతో సహాయంగా ఉంటుంది...."

అతని మాటలు నిర్ఘాంతపోయి వింటోంది ఇందిర.

తనకున్నలాంటి ఆలోచనలే అతనికీ ఉన్నాయా? భగవంతుడా! ప్రతి మనిషి ఇలాగే ఆలోచిస్తే ఇంక దీనికి అంతం యెక్కడ? ప్రతి మనిషీ తన పై అంతస్తుకి నిచ్చెనలేయడమేనా? మరి పక్కనున్న వాళ్ళ సంగతి ఆలోచించే దెవరు?

ఆ సాయంత్రం ఇంట్లో ఆమెతల్లి మళ్ళీ వివాహం గురించి కదిలించినప్పుడు "ఆ సంబంధమే ఒప్పుకుంటున్నాను...." అంది ఇందిర మనస్ఫూర్తిగా. □